నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | సెప్టెంబర్ 13, 2024 | www.navatelangana.com

గొర్రెల పెంపకందారులకు సబ్సిడీ రుణాలందివ్వాలి :ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్
గొర్రెల పెంపకం దారులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గురువారం హైదరాబాదులో సభ్యసాచి ఘోష్, ప్రిన్సిపాల్ సెక్రటరీ,ఎహెచ్ డిడి ఎఫ్ డిపార్ట్మెంట్ నీలి మహబూబ్ నగర్ గొర్రెల పెంపకం దారుల సంఘం సభ్యులతో కలిసి లక్కీ పత్రం అంద జేశారు. మహబూబ్ నగర్ జిల్లా యూనియన్ మొత్తంలో సభ్యులు లక్షకు పైగా ఉన్నారని, వారంతా కూడా గొర్రెలను నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని, వీరికి 2012 సంవత్సరంలో 64 కోట్లను 20 శాతం సబ్సిడీతో రుణం మంజూరు చేశారని గుర్తు చేశారు. గతంలో రుణాలు పొందిన వారిలో మొత్తంలో 1640 మంది సభ్యులు పూర్తి స్థాయిలో రుణాలను చెల్లించారని తెలిపారు. ఎజిల్లా గొర్రె కాపర్ల చైర్మన్ శాంతన్న యాదవ్ జిల్లా డైరెక్టర్ రాజగోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

మినీ ట్యాంక్ బండ్ వరద తాకిడికి తట్టుకునేలా చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-మహబూబ్ నగర్
భవిష్యత్తులో వర్షాలు ఒచ్చినా, మినీ ట్యాంక్ బండ్ వరద తాకిడికి తట్టుకునేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మినీ ట్యాంక్ బండ్ పరిసరాల ప్రాంతా లను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బిముదిరాజ్ సోదరులు తాము చెరువులో చేపలు పెంచుకుంటున్నామని మాకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని అర్జీ పెట్టుకున్నారని తెలిపారు. ముదిరాజ్ సోద రులకు నష్టం కలగకుండా, ఆదుకుంటామని, తగిన జాగ్రత్తలు తీసు కోవాలని అధికారులతో ఆదేశించారు.చైర్మన్ వెంట ముదిరాజ్ సోదరులు ఉన్నారు.

ఘనంగా ఎస్ఆర్‌నగర్ కాలనీ వినాయక నిమజ్జనం



నవతెలంగాణ- జడ్చర్ల
పట్టణం ఎస్ ఆర్ నగర్ కాలనీ వినాయక నిమజ్జనం ఐదు రోజులు గణనాథుడు విశేష పూజలు అందుకొని గురువారం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఆర్‌నగర్ కాలనీ గణేష్ యొక్క వేలంపాటలో కావాలి నరసింహ 22వేల రూపాయలకు గణనాథుడి లడ్డూ తగ్గించుకున్నారు. అలాగే గణేష్ యొక్క కండువాను సునీల్‌గౌడ్ 4500 రూపాయలకు దక్కించుకున్నారు. స్వామి వారి ముందు ఉన్న కలషంను ఆర్మీసంతోష్ కుమార్ రూ.3500లకు దక్కిం చుకున్నారు.

పీఆర్టీయూ తెలంగాణ మూసాపేట మండల కార్యవర్గ ఎన్నిక



నవతెలంగాణ మహబూబ్‌నగర్
మూసాపేట మండలం పీఆర్టీయూ తెలంగాణ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా కృష్ణ, సురేష్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి పీఆర్టీయూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్ ఎన్నికల అధికారిగా వ్యవ హరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన కృష్ణ మహారాజ్ సురేష్ మాట్లాడుతూ దాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారి నేతృత్వంలో పనిచేస్తున్న పీఆర్టీయూ తెలంగాణ సంఘం ద్వారా మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ ఎన్నికల కార్యక్ర మానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్య దర్శి రమాకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత నెలలో జరిగిన అధ్యాపకుల బదిలీల సందర్భంగా ఏర్పడిన ఖాళీలలో తానాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నీ వెంటనే నియమించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకార దర్శి సి.రాజు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.జిల్లాలోని చిన్నచింతకుంట,మహమ్మదాబాద్ జూనియర్ కళాశాలలో తక్షణమే గెస్ట్ ఫ్యాకల్టీ నియమించాలని డిమాండ్ చేశారు.విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్న సబ్జెక్టులకు సంబంధించిన అధ్యాపకులు లేకపోవడం వలన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతున్నదన్నారు.కావున రెగ్యులర్ అధ్యాపకులు వచ్చేవరకు విద్యార్థులు నష్టపోకుండా తక్షణమే గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని లేనిపక్షంలో అఖిలభారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ , రమేష్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడే మండల స్థాయి క్రీడా పోటీలు



నవతెలంగాణ- మిడ్జిల్
మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ మిడ్జిల్ పాఠశాలలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 నుండి 17 సంవత్సరాల విద్యార్థిని, విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు రాజేంద్ర గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. క్రీడా పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అన్ని పాఠశాల బాలురు,బాలికలు ఈ క్రీడా పోటీలో పాల్గొనాలని ఆయన కోరారు.

చార్లెస్ కు ఘన స్వాగతం



నవతెలంగాణ -బాలానగర్
చార్లెస్ సైకిల్‌పై యాత్ర చేస్తూ 45 కిలోమీటర్లు సైకిల్‌పై దేశం తిరుగుతూ గురువారంబాలానగర్ మండలానికి చేరుకున్నారు. బాలానగర్ ఎస్ఐ తిరుపాల్ జి స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఇంత వయసులో సైకిల్‌పై యాత్ర చేయటం గర్వకారణమన్నారు.

రైతులకు ఉచితంగా డ్రోన్ ద్వారానే పంటలకు పిచికారి

నవ తెలంగాణ- మిడ్జిల్
చిన్న ,సన్న కారు ఒక హెక్టార్ పొలానికి డ్రోన్ ద్వారా వరి, పత్తి, వేరుశనగ పంటలకు ఉచితంగా పంటలకు డ్రోన్ ద్వారా పిచికారి చేస్తున్నట్లు వ్యవసాయ శాస్త్రవేత్తలు స్వర్ణ ,శ్రీనివాస్ బాబు,గంగయ్య తెలిపారు. గురు వారం మండలంలోని కొత్తూరు గ్రామంలో డ్రోన్ సాంకేతిక ప్రదర్శన కార్యక్ర మానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. దుందిబి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కేంద్ర ప్రభుత్వం భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా రైతులకు పంట పొలాలకు పిచికారి చేస్తున్నట్లు వాళ్ళు తెలిపారు.కార్యక్రమంలో దుందిబి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, మంజుల భద్రయ్య, రైతులు కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఐదు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

బాలానగర్ : ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన ఐదు నెలల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం బాల్ నగర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట పారిశుధ్య, సెక్యూరిటీ,పేషంట్ కేర్ విభాగాల కార్మికులు నిరసన ధర్నా చేపట్టారు.అనంతరం జిల్లా వైద్య సమన్వయ అధికారిని డాక్టర్ చంద్రకళకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి కార్మి కులు గోపాల్ చారి,అంజి,రాఘవేందర్,సుగుణ,పద్మ,అనిత, సునీత ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



నవతెలంగాణ -మహమ్మదాబాద్
మండల పరిధిలోని నంచర్ల ఉన్న గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థి అనారోగ్యానికి గురి అయితే జాగ్రత్తలు తీసుకోకపోవడంపై కలెక్టర్ విజయేంద్ర బోయి ఆగ్రహం వ్యక్తం చేశారు.రికార్డులు పరిశీలించారు. అక్కడే అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థిని పలకరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థి కుటుంబ సభ్యులకు సమాచారం ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.పిహెచ్‌సి లో ఏఎన్ఎం తీరుపై కలెక్టర్ మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని రికార్డులు పరిశీలించారు. అనంతరం ఎస్బిఐ బ్యాంకు లోకి వెళ్లి రైతుల సమస్యలు,రుణమాఫీ ఎంత మందికి రైతులకు మాఫీ అయిందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులో ఉన్న రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు దిగ్గజం ఇకలేరు



మహబూబ్‌నగర్‌లో..



- ఏచూరి మరణం దేశానికి తీరని లోటు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘన నివాళ్లు
- ప్రపంచ దేశాలలో గుర్తింపు పొందిన కమ్యూనిస్టు దిగ్గజం
- వనపర్తి,మహబూబ్‌నగర్ ,నాగర్‌కర్నూల్,గద్వాల, నారాయణపేట జిల్లాల సీపీఐ(ఎం) కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు



వనపర్తిలో ర్యాలీ చేస్తున్న నాయకులు



నాగర్‌కూర్నూల్‌లో..

నవతెలంగాణ
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
కమ్యూనిస్టు దిగ్గజం ఇక లేరు సీతారాం ఏచూరి మరణం సామ్యవాదులకు తీరనిలోట వామపక్ష ప్రజాతంత్ర లౌకిక ఉద్యమాలకు దిక్సూచి ఆయన నడిచిన బాటలో ఉద్యమాలు నిర్మించడమే నిజమైన నివాళి అని వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు.గత కొంతకాలంగా ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్ లో శ్వాసకోశ ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సీతారాం ఏచూరి గురువారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు.ఆయన మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జోహార్ సీతారాం ఏచూరి అంటూ నినాదాలు చేస్తూ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు అర్పిస్తూ అంబేద్కర్ చౌరస్తా నుండి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి రాజు చౌక్‌లో వారి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ నాగేశ్వర్ పూలదండ వేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పూలు వేసి నివాళులర్పించారు.



నారాయణపేటలో..

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మృతి కమ్యూనిస్టు ఉద్యమాలతో పాటు భారతదేశానికి తీరని లోటు అని నారాయణపేట జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. వెంక ట్రామరెడ్డి ,సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న అన్నారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి భారతదేశానికి తీరనిలోటని మహబూబ్‌నగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ రాములు అన్నారు. గురువారం సీఐటీయు జిల్లా కార్యాలంలో ఏచూరి సంతాప సభ నిర్వహించారు ముందుగా ఎచూరి చిత్ర పటానికి మాలలూ వేసి నివాళులర్పించారు.ఈ ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి విద్యారంగ సమస్యల పరిష్కారం పోరాడుతూ అనేకసార్లు జైలు జీవితం అనుభవించారని తెలిపారు ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో బంగారు పతకాలు సాధించిన ఉన్నత ఉద్యోగ అవకాశాలు వచ్చిన వాటన్నింటినీ కాదని తన జీవితాంతం పీడిత ప్రజల పక్షాన పోరాడారని కొనియాడారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు,నాగర్‌కూర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్‌కూర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో సీతారాం ఏచూరి కి సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ పక్షాన విప్లవ జోహార్లు అర్పించారు.భారతదేశ రాజకీయాల్లో తిరుగులేని నాయకుడని ఎలాంటి స్వార్థం లేకుండా దేశంలో విప్లవ పట్టి నిర్మాణం కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప విప్లవ నాయకుడు అసమానతలు లేని సమాజాన్ని ఆకాంక్షించిన యోధుడు .

ఆర్థిక సమానతలు అంతరాలు లేని సమాజాన్ని ఆకాంక్షించి ఆ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు ఉద్యమించిన పోరాట యోధుడు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అని గద్వాల జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి అన్నారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



గద్వాలలో..

సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు



మహబూబ్‌నగర్‌లోని పీయూలో..

నవ తెలంగాణ మహబూబ్‌నగర్
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి భారతదేశానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ రాములు అన్నారు. గురువారం సీఐటీయు జిల్లా కార్యాలంలో ఏచూరిసంతాప సభ నిర్వహించారు. ముందుగా ఎంచురి చిత్ర పటానికి పూల మాలలూ వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సీతారాం ఏచూరి ఢిల్లీలోని ఏమ్స్ లో మృతి చెందారని, విద్యార్థి దశ నుండే రాజకీయాల వైపు వచ్చారన్నారు.నేపాల్ సంక్షోభ సమయంలో అక్కడ ప్రభుత్వ ఏర్పాటుకు సలహాలు సూచనలు ఇచ్చి ప్రభుత్వ కమ్యూనిస్టు ప్రభుత్వ ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించారన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిల్లెగోపాల్,ఆర్‌రామ్ రెడ్డి, రాందాస్, ఎన్‌కిష్టయ్యసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్ ,పద్మ , కడియాల మోహన్ రాజ్‌కుమార్, సీపీఐ సీనియర్ నాయకులు పరమేశ్వర్ గౌడ్, నాయకులు కమర్ అలీ, ప్రశాంత్ జాంగిర్ ,ఆటోఖాదర్, ఆదివిష్ణు, భానుప్రకాష్ ,సురేష్ ,శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు ఆ సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ 1974లో ఎస్ఎఫ్ఐలో చేరిన సీతారాం ఏచూరి జేఎన్‌యు లో చేరి యూనివర్సిటీ సమస్యలపై పోరాడారు. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగంధీ ముందు ధైర్యంగా నిలబడి నిలిచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షుడు భరత్ నాయకులు సాయినందు,మణికంఠ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : కమ్యూనిస్టు విప్లవ నేత మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ తెలుగు తేజం ఆచరణశీలి ఉద్యమ కెరటం ఆదర్శ కమ్యూనిస్టు నాయకులు సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టీలకు సోషలిస్టులకు దేశ ప్రజలకు తీరని లోటని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంధ్య కార్తీక్ పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అన్నారు. పాలమూరు యూనివర్సిటీ మెయిన్ గేట్ ముందు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి గల నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంధ్య కార్తీక్ ,మాదిగ పియుజేఏసీ చైర్మన్ బత్తినిరాము, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కమలాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి దేవరాజ్ మాదిగ, యూనివర్సిటీ అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ, ఎస్ఎస్ యు ఐపియు ఉపాధ్యక్షుడు వంశీ ,ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు, శివ, పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్ నగర్ : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం వామపక్ష వాదులకు తీరని లోటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ అన్నారు. గురువారం సీపీఐ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించి అతను చేసిన పోరాటాలను స్మరించుకోవడం జరిగింది. విద్యార్థి దశ నుండే సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు చేశాడని తెలిపారు. దేశంలోనే కార్మిక కర్షక ,రైతు సమస్యలపై నిరంతర ఉద్యమ ప్రణాళికలు చేసేవాడని తెలిపారు. దేశ ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలపై అనుభవం కలిగిన నాయకుడు అన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండపల్లి రాము భాష డ్యామ్ అంజి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ ,లక్ష్మణ్ పియు విద్యార్థి నాయకుడు పవన్, నరహరి, విజయ్ గోపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ని పరామర్శించిన పొంగులేటి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
మాజీ మంత్రి చర్ల కోల లక్ష్మారెడ్డినీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు పరామర్శించారు. లక్ష్మారెడ్డి భార్య స్వేతా లక్ష్మారెడ్డి ఐదు రోజుల క్రితం మరణించిన విషయం తెలిసిందే. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన విషయం తెలుసుకొని అనేకమంది ప్రము ఖులు ఆయన సొంత నివాసమైన తిమ్మాజీ పేట మండలం ఆవంచకు వచ్చి ఆయనను పరామర్శిస్తున్నారు. ఆయనతోపాటు సంతోష్ రావు మాజీ మంత్రి వినోద్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.ఈనెల తొమ్మిదిన జరిగే దశదిన కర్మ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, కేటీఆర్ హరీష్ రావులు ఆవంచకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

మిడ్జిల్ : జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి ఇటీవల మరణించడంతో నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవాంచ గ్రామంలోని ఆయన నివాసం లో మిడ్జిల్ మండల బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్ లక్ష్మారెడ్డి పరామర్శించారు.వారి వెంబడి గోపాల్, జగన్ గౌడ్ కేశవులు ఉన్నారు. ఫోటో రైటర్ ఆవాంఛలో శ్వేతారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మిడ్జిల్ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాలు అరికట్టండి :కలెక్టర్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్
రోడ్డు ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయి అన్నారు. గురువారం ఐడిఓసి లో , రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల విషయంలో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనదని, మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలలో 18 నుండి 45 సంవత్సరాల లోపు ఉన్న వారు ఎక్కువగా చనిపోతున్నారని తెలిపారు. వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే 44, 167 మరియు స్టేట్ హైవే 20 పై పోలీస్ శాఖ అధికారుల ద్వారా కనుగొన్న బ్లైండ్ స్పాట్ల వద్ద రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలన్నారు.తమ వాహనము ఎంత వేగంతో వెళ్తున్నది వాహన చోదకున్ని అలర్ట్ చేసేలా రోడ్లపై వేగాన్ని సూచించే డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ ఎస్పీ రాములు, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, రవాణాశాఖ అధికారి, మహబూబ్నగర్ డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ, ఆయా సంస్థల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్
ఇటీవల జడ్చర్ల మాజీ శాసనసభ్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించే నిమిత్తం రాష్ట్ర రెవెన్యూ, సమాచార ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేట మండలం అవంచకు జడ్చర్ల మీదుగా వెళుతుండగా, జడ్చర్ల వద్ద మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎస్ .మోహన్ రావు, ఆర్డిఓ నవీన్ ,తహసిల్దార్ రాజీవ్ రెడ్డి, తదితరులు మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి పూల మొక్కలు అందజేశారు . అనంతరం మంత్రి నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం అవంచలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.అనంతరం దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి తండ్రి జీ. కృష్ణారెడ్డి ఇటీవల మరణించగా, విషయం తెలుసుకుని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం చిన్న చింతకుంట మండలం, దమగ్నాపూర్ లోని మధుసూదన్ రెడ్డి స్వగృహానికి వెళ్లి శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డికి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

వలస కార్మికుల బతుకులు అధ్వానం : సీఐటీయూ



నవతెలంగాణ- జడ్చర్ల
వలస కార్మికుల బతుకులు అధ్వానమని సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. వలస కార్మికుల బతుకులు అధ్వానం సిఐటియు. సర్వేలో తేలిన పలు సమస్యలు గురువారం సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోలేపల్లి పలు పరిశ్రమల్లో సర్వే చేవారు.ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్, ఒరిస్సా, యూపి,హర్యానా,చతిస్గడ్ ,తదితర హిందీ రాష్ట్రాల కార్మి కులు అధ్వానమైన బతుకులు గడుపుతున్నారని సర్వే తెలిం దన్నారు.కార్మికుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని, పిఎఫ్, ఈఎస్ఐ ,బోనస్, గ్రాటిటీ, ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఉందన్నారు.రసాయన ఇతర ఉత్పత్తులు చేస్తున్న కంపెనీలు కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.చిన్న రేకుల షెడ్లు కిరాయి రూములలో ఎదురు తడకలు, వేసుకొని వలస కార్మికులు, బతుకులీడుస్తున్నారని వారు తెలియజేశారు.

పోలీసులకు శారీరక సామర్థ్యం ,నైపుణ్యం అవసరం: ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్
పోలీసింగ్ వ్యవస్థ అన్ని రంగాల్లో పటిష్టంగా పనిచేయాలంటే శారీరక సామర్థ్యం, నైపుణ్యం ఎంతో అవసరం అని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. గురువారం జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం జడ్చర్ల లో స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలు రకాల ఇండోర్, ఔట్ డోర్ గేమ్స్ విజేతలుగా నిలిచిన శిక్షణా పోలీసు కానిస్టేబుల్ లకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వం సాలూ జరగకుండా నిరోధిస్తూ, కాపాడేందుకు రూపొం దించిన వ్యవస్థే పోలీస్ వ్యవస్థ. మరి పోలీసింగ్ వ్యవస్థ అన్ని రంగాల్లో పటిష్టంగా పనిచేయాలంటే శారీరక సామర్థ్యం, నైపుణ్యం ఎంతో అవసరం. అందుకు శిక్షణ ఒక్కటే సరిపోదు. క్రీడలు కూడా ఎంతో దోహద పడుతా యన్నారు.. క్రీడలు పట్టుదలను,శక్తి సామర్థ్యాలను, పోటీ తత్వాన్ని, ఆనందాన్ని పెంచుతాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డిటిసి వైస్ ప్రిన్సిపల్ నరసింహులు, డీటీసీ అవుట్డోర్ ఇన్చార్జి ఆర్ఐ రమేష్, చీఫ్ లా ఇన్స్పెక్టర్, రవికుమార్, మరియు ఇతర శిక్షణా సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | సెప్టెంబర్ 13, 2024 | www.navatelangana.com

ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ- వనపర్తి

ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను అధికారులు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో ఎల్‌ఆర్‌ఎస్‌పై మున్సిపల్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అక్రమ లే అవుట్లు, ప్లాట్‌లు వనపర్తి జిల్లాలో ఎన్ని ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయి, ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న యజమానులు ఎక్కడెక్కడ ఉన్నారనేది గుర్తించి నిబంధన ప్రకారం ఉన్న వాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అందుకు అనుసరించాల్సిన మెళుకువలు, నిబంధనలను సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌లు, టౌన్ ప్లానింగ్ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం-తల్లి బిడ్డ క్షేమం



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలం రాంపురం గ్రామనికి చెందిన, హుసేన్‌బీకి పురిటి నొప్పులు రాగా 108 సమాచారం ఇచ్చారు. అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో నొప్పులు అధికం కావడంతో అంబు లెన్స్‌లోనే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు 108 సిబంది శశి, పైలెట్ మైనోద్దీన్ తెలిపారు. తరు వాత వారిని పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించగా తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. హుస్సేన్‌బీ భర్త రఫీ అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

వీరనారీ ఐలమ్మకు ఘన నివాళి



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీనరసింహ కాలనీలో గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో వీరనారీ ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి, సభ్యులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐలమ్మ విస్నూర్ దేశ్‌ముఖ్, రజాకర్ల అరాచకాలపై 1940, 44 మధ్యకాలంలో ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిదన్నారు. రోకలిబండ చేత బూని దేశ్‌ముఖ్, రాజాకర్ల గూండాలను తరిమి కొట్టి భూపోరాటానికి నాందిపలికిందన్నారు. ఈమె భూ పోరాటం విజ యంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి రేణుక, కాలనీవాసులు శోభ, రమీజా, జ్యోతి, శేషమ్మ, కాశమ్మ, జయ, చంద్రమ్మ, భాగ్యమ్మ, లక్ష్మమ్మ, బాలకిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులకు మాజీ మంత్రి పరామర్శ



రవీందర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలం వైశాఖాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రవీందర్‌రెడ్డి ఇటీవల మోకాలు శస్త్రచికిత్స చేసుకోగా గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయనను పారామర్శించారు. ఆలాగే మాజీ వార్డు సభ్యుడు జక్కుల నడిపి బాలస్వామి మృతి చెందగా విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట పెబ్బేరు మండల బీఆర్ఎస్ నాయకులు వనంరాములు యాదవ్, పెద్దింటి వెంకటేష్, పరమేష్ నాయి, పి.నాగిరెడ్డి,వి వెంకటన్న గౌడ్, జక్కుల రవి, నర్సింహ, గోపి, బి.మహాదేవ్ నాయుడు, సంద ఎల్లయ్య, శంకర్ రెడ్డి, సందెపాగ సహదేవుడు, చిన్నపాగ రామకృష్ణ, రాకేష్, ఖలీల్, జాలివాల సాయలు, బాలకిష్టి, రవి, బుడుగు గణేష్, తిరుపతయ్య, మన్నెం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

• కలెక్టరేట్ ఎదుట సీపీఐ నాయకుల ధర్నా

నవతెలంగాణ-వనపర్తి రూరల్

తెలంగాణలో భారీ వర్షాలు, వరదల వల్ల భారీగా ప్రజలు నష్ట పోయారని ఈ వరదలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలంటూ గురువారం సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె.విజయరాములు, కార్య వర్గ సభ్యులు రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వరదలకు రూ.10,300 కోట్ల నష్టం జరిగినట్లు విపత్తుల కార్య నిర్వాహక శాఖ అంచనా వేసిందని ఆ మేరకే నిధులను కేంద్రం వెంటనే రాష్ట్రానికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటకు ఎకరానికి రూ. 30 వేలు, ఇండ్లు కూలిపోయి మరణించిన వారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇండ్లు పూర్తిగా కూలిపోయిన వారికి రూ.25 లక్షలు పాక్షికంగా దెబ్బతినే ఇంటికి 15వేలు తక్షణమె సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎమ్.నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ.కళావతమ్మ, జే.రమేష్ శ్రీహరి, గోపాలకృష్ణ, మోక్ష భాస్కర్, నాయకులు చిన్న కురుమయ్య, రమణ, అంజి, బాలకృష్ణ, అడివన్న, బాలరాజు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రవీందర్

నవతెలంగాణ- పెబ్బేరు

గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఎంపీడీవో రవీందర్ అన్నారు. పెబ్బేరు ఐసీడీఎస్ ప్రాజెక్టులో గురువారం నిర్వహించిన పోషణ మాసోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు పరిశుభ్రత పాటించాలన్నారు. పౌష్టికాహారంతో రక్తహీనత నివారించవచ్చున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యయొక్క ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో లక్ష్మమ్మ, సుపర్‌వైజర్లు ఆసియాషాహీన్, లక్ష్మీనారాయణమ్మ, పోషణ అభియాన్ టీం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో స్త్రీ శిశు సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు మాంసకృతులు తీసుకోవడవల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రభావతి, సంధ్యారాణి, విజయలక్ష్మి, ఖజియాబేగం, మాసూంబీ, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్ వైజర్ శ్రీలత

కామ్రేడ్ ఏచూరి మరణం పార్టీకి తీరనిలోటు

• సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్
• వనపర్తిలో నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి మార్కిస్టు పార్టీకి తీరని లోటు అని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ అన్నారు. గత కొంతకాలంగా ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్‌లో శ్వాసకోశ ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సీతారాం ఏచూరి గురువారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జోహార్ కామ్రేడ్ సీతారాం ఏచూరి అంటూ నినాదాలు చేస్తూ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు. సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు అర్పిస్తూ అంబేద్కర్ చౌరస్తా నుంచి రాజీవ్‌చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి రాజుచౌక్‌లో వారి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ నాగేశ్వర్ పూలదండ వేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పూలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు అడ్వోకెట్ నాగేశ్వర్ మాట్లాడారు. సీతారాం ఏచూరి మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)లో తెలుగు కుటుంబంలో 12 ఆగస్టు 1952న జన్మించారన్నారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్‌లో ఇంజినీర్‌గా పనిచేశారన్నారు. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి అన్నారు. వీరి మేనమామ మోహన్ కందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేశారన్నారు. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే గడిచిందన్నారు. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారన్నారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో 1970లో సీబీఎస్‌సీ హయ్యర్ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారన్నారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థిక శాస్త్రంలో బీఏ పూర్తి చేశారన్నారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారన్నారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా.. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్ని కొనసాగించలేకపోయారన్నారు. సీతారాం జర్నలిస్టు సీమా చిశ్తీని వివాహం చేసుకున్నారన్నారు. ఆయనకు ముగ్గురు సంతాన మన్నారు. విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి.. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైందన్నారు. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఐ(ఎం)లో చేరారన్నారు. జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్‌కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నారు. సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్ష కోటగా మార్చారన్నారు. ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారన్నారు. 1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీలోకి వెళ్లిన ఆయన 1992లో ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారన్నారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారన్నారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఐ(ఎం) మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. 2018 హైదరాబాద్ మహాసభ లోనూ, 2021 కోజికోడ్ మహాసభలోనూ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. అప్పటి నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారన్నారు. ప్రజాసమస్యలపై గళం విప్పుతూ.. ప్రజాసమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారన్నారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతో పాటు ఏచూరి కీలక పాత్ర పోషించారన్నారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ఏచూరిది ముఖ్య భూమిక అన్నారు. రచయితగానూ మంచి గుర్తింపు ఉందన్నారు. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారన్నారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్, న్యూసర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారని గుర్తు చేశారు. ఆ పార్టీ ఆధికారిక పత్రిక పీపుల్స్ డెమోక్రసీ పత్రికకు సుదీర్ఘకాలం సంపాదకులుగా పనిచేశారన్నారు. వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ.. వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.ఎస్. గోపి, బాల్‌రెడ్డి, మేకల ఆంజనేయులు, లక్ష్మి, జిల్లా నాయకులు ఏం.రాజు, కృష్ణయ్య, రమేష్, ఎస్.రాజు, ఆంజనేయులు, నందిమల్ల రాములు, ఉమా తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



వనపర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు



అమరచింతలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఏచూరి మృతిపై మాజీ మంత్రి సంతాపం

వనపర్తి రూరల్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపై మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం సంతాపం ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం పార్టీ ఆధునిక భావాలుగల గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలుపుతున్నానన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: అమరచింత పట్టణంలో సీపీఎం నాయకులు కాంమ్రెడ్ సీతారాం ఏచూరి మృతిపై సంతాపం ప్రకటిస్తూ భగత్ సింగ్‌నగర్‌లోని బీడీ ఫ్యాక్టరీ వద్ద పార్టీ జెండాలను అవనతం చేశారు. ఈ సందర్భంగా మండల నాయ కులు అజయ్. మాట్లాడుతూ 1974లో ఎస్ఎఫ్ఐలో సభ్యుడిగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందన్నారు. ఆ మరుసటి ఏడాదే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సభ్యునిగా చేరి పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి పార్టీకి ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఆయన మృతి కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌సుందర్, బుచ్చన్న, విజయ్, అరుణ్, నిశాంత్, లక్ష్మణ్, అమూస్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ కి ధాన్యాన్ని త్వరగా ఇవ్వాలి :కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు మిల్లర్లు ఇవ్వాల్సిన ధాన్యం రోజుకు 40 ఏసీకేలు ఇచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో బియ్యం అప్పగింతపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు ఏరైస్ మిల్లు ఎంత ధాన్యం అప్పగించింది, ఇంకా ఇవ్వాల్సిన ధాన్యం ఎంత అనే దానిపై మిల్లువారిగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికీ జిల్లా నుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై శాఖకు ఇవ్వాల్సిన ధాన్యం చాలా పెండింగ్ ఉందని అందువల్ల వచ్చే 20 రోజులు రోజుకు 40 ఏసీకే ల చొప్పున బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డీటీలను ఆదేశించారు. ఇందులో ఉప్పుడు బియ్యం రోజుకు 15 ఏసీకే లు ఇచ్చే విధంగా సివిల్ సప్లై అధికారి, డీఎం సివిల్ సప్లై బాధ్యతలు తీసుకోవాలని, మిగిలిన 25 ఏసీకేల మూడి బియ్యం బాధ్యతలను ముగ్గురు డి.టి లకు అప్పగించారు. నెలవుతో సంబంధం లేకుండా ప్రతి రోజూ 40 ఏసీకే ల ధాన్యం ఎఫ్‌సీఐకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డియం షేక్‌ఇర్ఫాన్, తహ సీల్దార్ మదన్ మోహన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

క్రాప్ బుకింగ్ క్షేత్రస్థాయిలో చేపట్టాలి

క్షేత్ర స్థాయిలో పర్యటించి క్రాప్ బుకింగ్ చేయని పక్షంలో ఎరువుల సరఫరా, పంట కొనుగోలు తదితర సూక్ష్మ ప్రణాళికలు తప్పుతాయని, అందువల్ల తప్పులకు అవకాశం ఇవ్వొద్దని కలక్టర్ ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖకు సంబంధించిన క్రాప్ బుకింగ్, రుణ మాఫీ కానీ రైతుల ఫ్యామిలీ గ్రూపింగ్, ఎరువుల వాడకం, అధిక వర్షాల వల్ల పంట నష్టం అంచనా పై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విస్తీర్ణాధి కారులు క్షేత్రస్థాయిలో వెళ్లకుండా ఇంటిదగ్గర కూర్చొని క్రాప్ బుకింగ్ నమోదు చేస్తున్నట్లు తెలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు లక్ష్యం మేరకు క్రాప్ బుకింగ్ చేయని ఏఈఓ లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు.

వ్యవసాయ రుణ మాఫీ కానీ రైతుల ఫ్యామిలీ గ్రూపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని కలక్టర్ మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మిగిలిపోయిన రైతుల వివరాలు తీసుకొని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 11 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వ ఉన్నాయని తెలిపారు. ఎరువుల వాడకంపై ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జొన్న రైతులు కంకులు రోడ్ల పై వేస్తున్నారని అది చాల ప్రమాదకరమన్నారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులకు ఈ విషయం పై అవగాహన కల్పించాలని సూచించారు. పంట నష్టం అంచనాల పై నిబంధనలు పాటించాలని కలక్టర్ సూచించారు. వర్షాల వల్ల 33 శాతానికి పైగా నష్టం జరిగితే పంట నష్టం కింద పరిగణించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు చేస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఏడీఏ కొత్తకోట దామో దర్, ఏడీఏ శివనాగిరెడ్డి, మండల వ్యవసాయ అధి కారులు, వ్యవసాయ విస్తర్నాధికారులు పాల్గొన్నారు.

10 గంటల లోపు జీపీ బోర్డులపై ఉంచాలి

సెప్టెంబర్ 13న ఉదయం 10 గంటల లోపు అన్ని గ్రామ పంచాయతీల నోటీస్ బోర్డుపై ఎలక్టరల్ రోల్ పెట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి ఆదేశించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఎలక్టరల్ షెడ్యూల్ అనుసరించి శుక్రవారం ముసాయిదా రోల్ ప్రకటించాల్సి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి అందరూ తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి షెడ్యూల్‌పై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 14 నుండి 21వ తేదీ వరకు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదులు తీసుకోవాలని, వచ్చిన ఫిర్యాదులను సెప్టెంబర్ 26 లోపు జిల్లా పంచాయతీ అధికారి ద్వారా పరిష్కరించి సెప్టెంబర్ 28న తుది ఓటరు జాబితా ప్రకటించాలని సూచించారు. ఎలక్టరల్ రోల్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు జిల్లా స్థాయిలో సెప్టెంబర్ 18న కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సెప్టెంబర్ 19న మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డీపీఓ సురేష్, జెడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీఓ పద్మావతి, డీఎల్పీఓ రఘునాథ్, అడిషనల్ డీఆర్డీఓ నాగేంద్ర, సిసెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ నాయక్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ భవన్నాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి పాత మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ భవన సముదాయాన్ని గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ భవన సముదాయం నిరుపయోగంగా ఉందని ఉపయోగం లోకి తీసుకురావాలని మార్కెట్ కమిటీ అధ్యక్షు డు శ్రీనివాస్ గౌడ్‌కు సూచించారు. విద్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో కొనసాగుతూ లక్షల రూపాయల అద్దె చెల్లిస్తున్నామని అలాంటి వాటిపై ఈ మార్కెట్ యార్డును సద్వినియోగపరచుకొనాలని ఆయన సూచించారు వీలైనంత త్వరగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను టౌన్ హాల్ను వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుటపాకల మహేష్, కౌన్సిలర్లు,పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

గోపాల్‌పేట్ మండలం బుద్ధారం గ్రామ ఉన్నత పాఠశాలను గురువారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి శిథిలావస్థలో ఉన్న వాటిని వెంటనే తొలగించి నూతన గదుల నిర్మాణాలకు కావాల్సిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దృష్టికి ఆయన తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ శిథిలావస్థలో ఉన్న గదులను తొలగించేందుకు వెంటనే చర్యలు చేపడతమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడి వారి ప్రగతిని తెలుసుకున్నారు. ఆయన వెంట మండల నాయకులు, అచ్యుత రామారావు, సత్యశీలా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జేఎన్‌టీయూలో ప్రత్యేక పూజలు

వనపర్తి పట్టణ శివారులోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు నెలకొల్పిన గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.24 కోట్లతో జేఎన్‌టీయూ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని త్వరలోనే నూతన భవనాలను ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఎల్ల వేళలా సహకరిస్తానన్నారు. విద్యార్థులు కళాశాలకు వచ్చి పోయేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరడంతో వెంటనే ఆయన స్పందించి బస్సు సౌకర్యం కల్పిస్తానని, ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్‌తో మాట్లాడి కళాశాల విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని ఆదే శించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలో గణనాథుడికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

చట్టాన్ని అతిక్రమిస్తే శిక్షలు తప్పవు

• జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శ్రీలత



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీలత

నవతెలంగాణ- వనపర్తి

సమాజంలో చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన శిక్షలు తప్పవని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బి.శ్రీలత అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తిలోని రావుస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మైనర్లుగా ఉన్న విద్యార్థులు వాహనాలను నడపరాదని సూచించారు. మీరు వాహనాలు నడిపితే వాహనాల యజమానులపై కేసు నమోదు అవుతాయని తీవ్రతను బట్టి శిక్ష ఉంటాయని వివరించారు. పిల్లలు ఫోక్సో చట్టాలపై అవగాహన చేసుకుని ఇందుకు సంబంధించిన నేరాలకు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ర్యాగింగ్ పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మూల్యం చెల్లించవలసి ఉంటుందని చెప్పారు. విద్యతో పాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పారు. భవిష్యత్తులో నేర రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, అసిస్టెంట్ లీగలేడ్ ఎం.శ్రీదేవి , సఖి కేంద్ర నిర్వాహకురాలు కవిత, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు డి.కృష్ణయ్య, న్యాయవాది నరేందర్ బాబు, కళాశాల ప్రధానాచార్యులు రాంకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంత విద్యార్థులకు నగదు అందజేత



విద్యార్థినికి నగదు అందజేస్తున్న పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అర్చన

నవతెలంగాణ- మదనాపురం

మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన మండలంలోని కొన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను గురువారం పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అనంత అర్చన అభినందించి రూ.5వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాల, గ్రామానికి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- వనపర్తి రూరల్

గోపాల్‌పేట్ మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ ,ఏదుట్ల కేజీబీవీలో గురువారం సీఎస్ఐఆర్, ఐసీటీ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వెజిటెబుల్ వేస్ట్ మరియు డ్రై బ్యాటరీలు వంటి సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వత్సలరాణి, డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ ప్రసన్న వెజిటేబుల్ వేస్ట్ ద్వారా కరెంటు ఉత్పత్తి, డ్రై బ్యాటరీలు రీసైకిల్ చేయడంతో పాటు అనేక సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాస్, అకాడమిక్ ఆఫీసర్ మహానంది, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, పాఠశాల పూర్వ విద్యార్థి మోహన్ బాబు, జూరాల డివిజన్ ఇంజనీర్, వ్యాపారవేత్త ఎల్.ప్రకాష్, రిటైర్డ్ లెక్చరర్ దశరథం తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవ సహాయం
- 17న ప్రజాపాలన దినోత్సవం

నవతెలంగాణ-కందనూలు

ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవ సహాయం ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సమావేశంలో సెప్టెంబర్ 17న జరుప బోయే ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్ల గురించి జిల్లా అధికారులకు తమ శాఖలకు సంబంధించిన పనులను అదనపు కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 17న నిర్వహించే ప్రజాపాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ చేయనున్నట్లు, అందుకు తగ్గ ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే కార్యక్రమానికి అధికారులందరూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో జాతీయ పతాకావిష్కరణ తప్పనిసరిగా చేయాలని సూచించారు. ముఖ్యఅతిథి సందేశం తదితర అంశాల పట్ల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు తూడుకుర్తి విద్యార్థులు



నవతెలంగాణ-కందనూలు

ఈనెల 11న నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్నే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబ్ జూనియర్ అండర్-14 బాల, బాలికల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టుకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు నాగర్‌కర్నూల్ జిల్లా తుడుకుర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి కోట్ల పల్లవి ఏడో తరగతి, దాసరి నరహరి ఆరో తరగతి, ఎనిమిదో తరగతి చదువుతున్న గుంత కార్తీక్‌లు రాష్ట్ర స్థాయి అండర్-14 సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీలకు ఎంపికయ్యారనీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సామా రమేష్ తెలిపారు. ఈ పోటీలు మౌలాలిలో న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ మోడల్ స్కూల్, హైదరాబాద్ నందు ఈనెల 13, 14, 15 తేదీలలో జరుగు సబ్ జూనియర్స్ అండర్-14 ఖో ఖో పోటీలో పాల్గొంటారని, పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రఘు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయా స్థాయికి ఎదగాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యం, కర్నాకర్ రెడ్డి, కృష్ణమోహన్, సఫియ, విమల, అరుణ, క్రీడాకారులను అభినందించారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ
- తెలంగాణ విలీనం - వక్రీకరణలు బుక్ లెట్ విడుదల



నవతెలంగాణ-కొల్లాపూర్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీనం, వక్రీకరణలు అనే బుక్ లేట్‌ను సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పేదలందరికీ ఐక్యం చేసి వీరోచిత పోరాటం చేసి 10 లక్షల ఎకరాల భూమిని పంచి, మూడువేల గ్రామాలను విముక్తి చేసిన ఘనత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానిదేనని కొనియాడారు. అలాంటి పోరాటాన్ని వక్రీకరిస్తూ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను బీజేపీ నాయకత్వం సెప్టెంబర్ 17 చుట్టూ తిప్పుతున్నారు. అప్పటి హైదరాబాద్ సంస్థాన రాజు అయిన నైజాం ముస్లిమని ముస్లిం రాజు నుండి హిందువులకు విముక్తి జరిగిందని, హిందూ ముస్లింల మధ్య మత ఘర్షణగా చిత్రీకరిస్తున్నది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మొట్టమొదటి అమరవీరుడు దొడ్డి కొమరయ్య, సోయాబుల్లా ఖాన్ లా మరణంతో గ్రామాలకు గ్రామాలే ప్రజలు ఐక్యంగా నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటం కాదన్నారు. కొల్లాపూర్ మండలంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి.సలీం, అశోక్, బాలపీర్, చంద్రు నాయక్, జల్లాపురం సురేందర్, బత్తిని రాజు, ఏ.రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏఈ

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాలలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక ఏఈ శ్రీనివాస్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 13న ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు మహబూబ్ నగర్ చౌరస్తా, ప్రభుత్వ ఆస్పత్రి, గాంధీనగర్, ఆర్టీసీ డిపో, పోలీస్ స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, శివాజీ చౌక్, దామోదర్ రెడ్డి ఆస్పత్రి, పాత గ్రామ పంచాయతీ, సిలార్ పల్లి తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. 11 కెవి విద్యుత్తు లైన్‌లో మరమ్మత్తుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామని, ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు అర్థం చేసుకొని విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ప్రారంభ సభను భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ ప్రాంతంను స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయాలని సాగించిన మహత్తర పోరాటంలో 4,500మంది తమ ప్రాణాలను అర్పించారన్నారు. సుమారు 3వేల గ్రామాలను దాస్య శృంఖలాల నుండి విముక్తి చేసి, పదిలక్షల ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంచిందన్నారు. భూమికోసం, భుక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటానికి ఎర్ర జెండా నాయకత్వం వహించిందన్నారు.రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మోహియెా ద్దీన్ పిలుపునివ్వగా ఆరుట్ల రామచంద్ర రెడ్డి, ఆరుట్ల కమలాదేవి, ధర్మ బిక్షం గౌడ్, సురవరం వెంకట్రామిరెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, షేక్ బందగి ఇలా అనేకమంది కమ్యూనిస్టు వీరులు నాయకత్వం వహించగా, నాటి అగ్ర నాయకులైనా కమ్యూనిస్టు పార్టీ పితామహులు చంద్ర రాజేశ్వరరావు ఈ ఉద్యమాన్ని పర్యవేక్షించారు. ప్రస్తుత రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 17న ప్రజాపాలన దినోత్సవం పేరుతో జండాలను ఎగర వేసి కార్యక్రమాన్ని మమ అనిపియాలనే ప్రయత్నం చేస్తుందని, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే నాటి కమ్యూనిస్టు పార్టీ ఉజ్వల ఘట్టాలను ప్రజలకు నిజాయితీగా వివరించి స్వతంత్ర భారతదేశంలో తెలంగాణ ప్రాంతం ఎలా విలీనమైందో, ఎలాంటి పోరాటాలు చేశారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు.

గణపతి మండపం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కందనూలు



జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ సంఘమిత్ర పాఠశాల పక్కన శివశక్తి గణేష్ యువక బృందం సభ్యులచే ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే.రాజేష్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. కాలనీవాసులు ఐక్యతతో గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు, సామాజిక సేవలు అందిస్తున్న వివరాలు, కాలనీ సమస్యలు అంగన్వాడీ కేంద్రం, కాలనీలో బస్తీ దవాఖానా, రోడ్లు, ఆశ నియామకం చేయాలని కందికొండ గీత, కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో అందరూ ఐక్యంగా ఉంటూ సామాజిక సేవలు, ఆధ్యాత్మిక భావనలతో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కందికొండ గీత శ్రీనివాసులు దంపతులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే కాలనీవాసులతో ఇష్ట గోష్టిగా మాట్లాడి అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంల యువత, మహిళలు, చిన్నారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు



నవతెలంగాణ-కందనూలు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరికి సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ పక్షాన విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ ప్రపంచ రాజకీయాల్లో సైద్ధాంతిక సిద్ధాంత వేత్త, రాజకీయ దురంధరుడు, భారత విప్లవ వేగుచుక్క ఏచూరి మరణం తీవ్రమైన బాధాకరమైన పరిస్థితిలో ఏచూరికి నివాళులు అర్పించారు. భారతదేశ రాజకీయాల్లో తిరుగులేని నాయకుడని ఎలాంటి స్వార్థం లేకుండా దేశంలో విప్లవ పట్టి నిర్మాణం కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప విప్లవ నాయకుడని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కే.గీత, నాయకులు అశోక్, కాశన్న, రామయ్య మధు, సత్యనారాయణ, వెంకటేష్, నరసింహ, లింగం, క్రాంతి, జగదీష్ పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు



నవతెలంగాణ-కందనూలు

సుప్రీం కోర్టు ఉత్తర్వులు, రాష్ట్ర హైకోర్టు సూచనలు మేరకు ఈనెల 28న నిర్వహించే 7వ జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు తెలిపారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవ సదన్ భవనంలో ఈనెల 28న జిల్లాలో నిర్వహించే 7వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సబితతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కోర్టుల్లో అనేకమైన కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కోర్టులో వేయని వివాదా కేసులు ఉంటే అవి కూడా ముందస్తు పిటిషన్స్ ఫిర్యాదుగా స్వీకరించి సమన్యాయం అందించుటకు ఈ లోక్ అదాలత్ మంచి పాత్రను పోషిస్తుందన్నారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి కోర్టుల్లో ఈనెల 18 నుండి 28న జాతీయ లోక్ అదాలత్ వరకు ప్రతిరోజు ఉదయం 9గంటలకు న్యాయమూర్తులు అందుబాటులో ఉంటారని, కక్షిదారులు కలిసేలా ప్రత్యేకంగా ఈ సమయాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈసారి కొత్తగా సుప్రీంకోర్టు తీసుకువచ్చిన నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టులో ఉన్న తగాదాలను సైతం ఇరుపక్షాల వారు తమ న్యాయవాదులతో జిల్లా న్యాయస్థానంలో నిర్వహించే లోక్ అదాలత్‌లో సంప్రదిస్తే అట్టి కేసు పూర్వాపరాలను పరిశీలించి రాష్ట్ర హైకోర్టుకు సమర్పించడం ద్వారా కక్షిదారులు ఢిల్లీకి వెళ్లాల్సిన అవసరం లేకుండా కేసుల పరిష్కారమవుతుందన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

కల్వకుర్తి మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్మన్ సత్యం అధ్యక్షతన గురువారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏ వార్డుకు వెళ్లిన డ్రైనేజీ, సీసీ రోడ్ల గురించే స్థానిక కౌన్సిలర్లు అడుగుతున్నారని ఆయన గుర్తు చేశారు. గతంలో కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. మరో 15 కోట్లు



మంజూరు చేయించి పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందు కు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగవలసిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఎక్కడైనా సమస్య వస్తే సిబ్బంది వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల అనేక కాలనీలలో వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి సమస్యలను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన కమిషనర్..

కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన షేక్ మొహమ్మద్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయనకు శాల్వా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

అధిక సాంద్రత పత్తి సాగు యాజమాన్యంపై శిక్షణ



నవతెలంగాణ-బిజినేపల్లి

కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు యాజమాన్యంపై శిక్షణ కేవీకే పాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లారెడ్డి సహ పరిశోధన సంచాలకులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంట తీసుకునేందుకు అనువైన అధిక సాంద్రత పద్ధతి ప్రాముఖ్యత గురించి రైతులు ఈ పద్ధతులను అనుసరించడం వలన కలిగే లాభాలను వివరించారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం ద్వారా పంట అంతా ఒకేసారి పక్వానికి వచ్చి పంట కాలం తగ్గుతుందని, తద్వారా రెండవ పంటను సాగు చేసుకోవచ్చన్నారు. మన జిల్లాలో నేలలో అధిక సాంద్రత పత్తి సాగుకు అత్యంత అనువైనదిగా సూచించారు. ఏడిఏ పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పంట సరళి, పత్తి సాగులో అధునాతన సాంకేతిక అయినా సుమాటిన్ ప్లాంటర్ వాడకవలన కలిగే లాభాలను వివరించారు. ప్రస్తుతం రైతులు పంట దశను బట్టి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ టీ.ప్రభాకర్ రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతుల్లో పత్తి సాగు యాజమాన్యంపై, అధిక సాంద్రత పత్తి సాగుపై స్పెషల్ ప్రాజెక్టు గురించి క్లుప్తంగా వివరించారు. ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో 448 హెక్టార్లలో అధిక సాంద్రత పత్తి సాగు పరిశీలించబడుతుందని ఈ ప్రాజెక్టులో 16 క్లస్టర్లలో 122 గ్రామాలు వాటిలో 577 మంది రైతుల పొలాలలో ప్రదర్శన క్షేత్రాల ద్వారా సాంద్రత పత్తి సాగు అనుకూలతలను పరిశీలిస్తున్నారన్నారు. డాక్టర్ ఓ.శైల మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగులో సమగ్రత సస్యరక్షణ చర్యలు గురించి సూచించారు. అనంతరం రైతులు, శాస్త్రవేత్తలు చర్చ గోష్టి నిర్వహించారు. కార్యక్రమంలో 186 మంది రైతులు, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఆదిశంకర్, కె.రామకృష్ణ, ఈ.జ్యోత్స్న, సీడ్స్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

వర్కర్లకు సబ్బులు, నూనేళ్లు, దుస్తులు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు డి.ఈశ్వర్



నవతెలంగాణ-కొల్లాపూర్

మున్సిపల్ వర్కర్లకు సబ్బులు, నూనెలు, దుస్తులు, పనిముట్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి. ఈశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ మేనేజర్ రమేష్ నాయక్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్లకు సబ్బులు, నూనెలు, దుస్తులు, పనిముట్లు ఇవ్వలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నదని విమర్శించారు. ఎన్నికల ముందు మున్సిపల్ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని వాగ్దానం చేసింది. కానీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఏరు దాటక ముందు ఓడ మల్లన్న ఏర్దాకా బోడి మల్లన్న చందంగా ఉన్నది ఈ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు. రెండవ పీఆర్సీ ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు ఒకపూట పని విధానం అమలు చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన సంస్కారాల కోసం రూ.30వేలు ఇవ్వాలన్నారు. వివిధ కేటగిరీలో పనిచేస్తున్న వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, కార్మికులు, కార్మికురాలు చనిపోతే కర్మకాండ పూర్తి వరకు 15 రోజులు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోతే కారుణ్య నియామకం కింద ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కారం చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు జె.వెంకటరమణ, ప్రసాద్, రాము, రమణ, రాఘవేందర్, రామస్వామి, లక్ష్మి, మున్నయ్య, గోవిందమ్మ, చంద్రకళ, కురుమయ్య, మల్లయ్య, మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిని కలెక్టర్ తనిఖీ చేయాలి : కేవీపీఎస్

- సమయపాలన పాటించని యుర్వేదిక్ డాక్టర్లపై చర్య తీసుకోవాలి



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆయుర్వేదిక్ డాక్టర్ టైం పాటించకుండా రెగ్యులర్‌గా డ్యూటీకి రాకపోవడం వలన ఆస్పత్రిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆస్పత్రి ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనాని(ఆయుర్వేదిక్) డాక్టపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ఓపి దగ్గర సిబ్బందిని పెంచాలని, ఆస్పత్రిలో దగ్గు మందులు లేవని చాలా సమస్యలు ఉన్నాయని, మందుల కొరత ఉందన్నారు. గర్భిణీలకు ప్రత్యేకంగా ఓపి కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. కాళ్లు, చేతులు విరిగితే టాబ్లెట్స్ తప్ప పీఓపీ పట్టీలు లేవన్నారు. సెక్యూరిటీ గార్డ్‌కి జీతాలు లేవన్నారు. న్యూట్రిషన్ కిట్లు లేవని, కేసీఆర్ కిట్లు లేవన్నారు. బాత్రూంలో సరిగా నీళ్ల రావడంలేదన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కేతపల్లి సత్యనారాయణ, శివరాం, చంద్రయ్య, కృష్ణయ్య, రాములు, భీముడు పాల్గొన్నారు.

డీలర్లకు బాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

- మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి



నవతెలంగాణ-బిజినేపల్లి

డీలర్లకు బాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకోబడతాయని మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి తెలిపారు. గురువారం లట్టుపల్లిలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం తనిఖీలు నిర్వహించారు. మండలంలో ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో 108 మెట్రిక్ టన్నుల యూరియా, ప్రవేట్ డీలర్ల దగ్గర 41 మెట్రిక్ టన్నుల యూరియా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బిజినపల్లిలో 95 మెట్రిక్ టన్నుల యూరియా నిలువలు ఉన్నాయి. మండలంలో మొత్తం 244 మెట్రిక్ టన్నుల యూరియా ఉంది. మండలంలో ఎలాంటి యూరియా కొలతలు లేదు. రైతు సోదరులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ నెంబరు తీసుకొని ఎరువులు కొనుగోలు చేయాలని తెలిపారు.



దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రపంచవ్యాప్తంగా దోపిడీ కొనసాగినంత కాలం ఎర్రజెండా ఉంటుందని జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ సమాజంలో దోపిడి చేసే వర్గం దోపిడికి గురయ్యే వర్గం రెండు ఉన్నాయని, ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందన్నారు. దోపిడీ అంతమై సమ సమాజం వచ్చేవరకు కమ్యూనిస్టులు కార్మికుల పక్షాన పోరాడుతున్న పోరాడుతుంటారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొన్ని పార్టీలు వక్రీకరించి ఆపోరాటానికి ఇలాంటి చరిత్ర లేని పార్టీలు సాయుధ పోరాటాన్ని వక్రీకరించే విధంగా తప్పుడు సంకేతాలు పంపుతున్నారని, అలాంటి వారికి సాయుధ పోరాటం గురించి ఏం తెలుసని ఎద్దేవ చేశారు. ఈ నెల 10 నుండి 17 వరకు తెలంగాణ వ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గడ్డంపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిని పేదలకు ఇళ్ల స్థలాలు పంచాలని త్వరలోనే పేదలందరిని కూడగట్టి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బిచ్చయ్య, మల్లయ్య, గోపాసు లక్ష్మణ్, జగదీష్, నిరంజన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వేడుకలు నాయకులు, కార్యకర్తలు, అభిమాన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజు చౌరస్తాలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పట్టణంలో జన్మదిన శుభాకాంక్షలు ఫ్లెక్సీలతో నిండిపోయింది. తన జన్మదినం సందర్భంగా శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన ఉమామహేశ్వరం సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. నిరంజన్ షావాలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లేనిటి ఫౌండేషన్ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇద్దరికీ ఆపరేషన్లు చేసి ప్రాణం పోశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లింగాల మండలంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లం గొండ్ల రాజన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కట్ చేసి సంబరాలు చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్లు గౌరీ శంకర్, అప్ప శివ, గోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ



నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రంలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ముందు సీపీఐ నిర్వహించిన భారీ ఆందోళనలో ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భారీ వర్షాలు వరదలు తెలంగాణ ప్రాంతాన్ని అతలాకుతలం చేశారన్నారు. రాష్ట్రంలో వేలకోట్ల నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. రాష్ట్రం లోని పేద, మధ్యతరగతి రైతులు వేసుకున్న వివిధ పంటలు వర్షాలు వరదల కారణంగా నీట మునిగి తీవ్ర నష్టం వాటిలిందన్నారు. దానితోపాటు పట్టణాల్లో పల్లెల్లో పాతబడ్డ చాలా ఇండ్లు నేలమట్టమయ్యాయని, వారిని ప్రభుత్వం ఆదుకో వాలని డిమాండ్ చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో సంభవించిన నష్టాన్ని పూడ్చేలని, అందులో భాగంగా తక్షణసాయంగా తెలంగాణ రాష్ట్రానికి పదివేల కోట్ల రూపాయలను సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్లో ఉన్న ఏవోకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బార్ల వెంకటయ్య, అసెంబ్లీ ఫయాజ్, కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి.నరసింహ, కే.యేసయ్య, కొమ్ము భరత్, బొల్లెద్దుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బిజినేపల్లి



బిజినాపల్లి గ్రామానికి చెందిన మిద్దె మల్లమ్మ అనే వ్యక్తి గురువారం మరణించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. ఆయన వెంట మంగి కురుమయ్య, గుంపాల రాములు, మంగి రవి, ఆనంద్ రెడ్డి, మిద్దె మష్నన్న, కురుమయ్య, కావలి అంజి, ముల్గర పరశురాములు పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని బోయాపూర్ గ్రామానికి చెందిన వడ్డెర బంగారయ్య ఇటీవల హైదరాబాదులో పనిచేస్తున్న దగ్గర గుంతలో పడి చనిపోయాడు. ఇతనికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నట్లు ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఉపసర్పంచ్ దాసర్ల శ్రీకాంత్ వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చి, రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మిద్దె బాలయ్య, మల్లేష్, రామకృష్ణ, సూర్యపాక హనుమంతు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గంప శ్రీనివాసులు

నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గంప శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. దేవాలయం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు అధ్యక్షతన గురువారం దేవాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆయన ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అనంతరం రమేష్ బాబు మాట్లా డుతూ గత 30ఏళ్లుగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా జరుపుతూ వస్తున్నామన్నారు. ఈ ఏడాది మరింత ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
శుక్రవారం | సెప్టెంబర్ 13, 2024 | www.navatelangana.com

సామాజిక మాధ్యమాల్లో ..
అనుచిత పోస్టులు చేయొద్దు : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పండగల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్య మాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం తదితరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయం గాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని అన్నారు. సామాజిక మాధ్యమాలు ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా విని యోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

కరపత్రాల విడుదల



నవ తెలంగాణ - మాగనూర్

సెప్టెంబర్ 30న జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున నిర్వహించనున్న సమాచార హక్కు చట్టం- 2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను తహసీల్దార్ బీ. సురేష్ ఆవిష్కరించారు. మాగనూర్ మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య, మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు మ్యాతరి గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలోఅసెంబ్లీ నాయకులు సందకృష్ణ , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇందిరా మహిళా శక్తి ..
క్యాంటీన్ ప్రారంభం



నవ తెలంగాణ - క్రిష్టా

ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా క్యాంటీన్‌ను ప్రారంభించనున్నట్లు మండల మహిళా సమాఖ్య ఇంచార్జ్ ఏపీఎం బస్వరాజ్ గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని గుడేబల్లూర్ గ్రామ హైరోడ్ వద్ద ఈ క్యాంటీన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి హాజరు కానున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక పురోగతికి కృషి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన



నవ తెలంగాణ - ఊట్కూర్

వై ఆర్ జీ స్వచ్ఛంధ సంస్థ లింక్ వర్కర్ స్కీం ప్రోగ్రాం ద్వారా గురువారం ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జెడ్.పీ.హెచ్.ఎస్ బాయ్స్‌లో 10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సి ఎల్ డబ్ల్యూ ఎస్ అశోక్ నర్సింలు మాట్లాడుతూ హెచ్ఐవీ నాలుగు రకాలుగా సోకుతుందని అన్నారు. కలుషితమైన సూది, సిరంజీలను వాడరాదని , హెచ్ఐవీ సోకిన వ్యక్తి నుంచి రక్తం తీసుకోరాదని , హెచ్ఐవీ సోకిన వ్యక్తులతో లైంగిక సంబంధం పెట్టుకోరాదని ఒకవేళ తల్లికి హెచ్ఐవీ సోకినట్లయితే ఖచ్చితంగా ఆసుపత్రిలో కాన్పు చేయించుకోవాలని తద్వారా పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవీ రాకుండా నివారించవచ్చని సూచించారు. అలాగే క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకొని హెచ్ఐవీ ఉన్నది.. లేనిది తెలుసుకోవాలని సూచించారు. హెచ్ఐవీ సోకిన కూడా భయప డరాదని, ఏ ఆర్ టీ మందుల ద్వారా జీవిత కాలాన్ని పెంచు తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ , అధ్యాపక పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో పాటు 100మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు
విద్యార్థినీ ఎంపిక



నవ తెలంగాణ - క్రిష్టా

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కున్సీ గ్రామ 8వ తరగతి చదువుతున్న తనూజ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైంది. బుధవారం కర్ని గ్రా మాల్లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 విభా గంలో 'ఖో ఖో' పోటీలకు ఎంపిక నిర్వహి ంచారు. ఈ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను కనబరిచి తనూజ రాష్ట్ర స్థాయి 'ఖో ఖో' పోటీలకు ఎంపికైంది. ఈ విషయాన్ని పాఠశాల వ్యాయామ ఉపా ధ్యాయులు సౌమ్య తెలిపారు. ఈ నెల13 నుంచి 15 వరకు . హైద్రాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. అసమాన ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీని పాఠశాల ప్రధానో పాధ్యాయులు సంతోషి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - నారాయణపేట

సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మృతి కమ్యూనిస్టు ఉద్యమాలతో పాటు భారతదేశానికి తీరని లోటు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామ రెడ్డి , సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను నిశితంగా పరిశీలన చేసి తగిన పరిష్కారాలు చూపేవారని, నేపాల్ కమ్యూనిస్టు ఉద్యమం కూడా తన సలహాలను సూచనలు తీసుకున్నదని అన్నారు. నిప్పులాంట మనిషి కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి మరణం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్‌రామ్ జిల్లా నాయకులు కాశప్ప, శివకుమార్, మహేష్ కుమార్ గౌడ్ , సీపీఐ జిల్లా నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పంట రుణాలు అందించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ - నారాయణపేట

బ్యాంకర్లు సకాలంలో పంట రుణాలు అందజేసి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ వీడియో కాన్ప రెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024 -25 లో 3061.11 కోట్ల రుణ ప్రణాళిక లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఎన్పీఏ అవుట్ స్టాండింగ్ పై చర్చించారు. యూనియన్ బ్యాంకు వారు వడ్డీ శాతం చాలా తక్కువగా ఉన్నదని తెలిపారు. పీఎం ఈజీపై టార్గెట్ పై ఎస్బీఐ అధికారులకు, బ్యాంకుకు లేఖ రాయాలని ఆదేశించారు. వ్యవసాయ పంట రుణాలను అన్ని బ్యాంకులు రెన్యువల్ చేసి కొత్త రుణాలు ఎక్కువగా ఇవ్వాలని పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళా శక్తి పై చర్చించారు. మహిళా శక్తిపై చేసిన ప్రతిపాదనలపై బ్యాంకర్లు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్బీఐ అధికారి మాట్లాడుతూ ఆర్బీఐ వజ్రోత్సవాల సందర్భంగా డిగ్రీ విద్యార్థులకు ఆన్లైన్లో పోటీపరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎల్ఎం స్కీం ఎంకరేజ్ చేయాలని కోరిన బ్యాంకర్లు పీఎం ఈజీపీ ప్రాజెక్టు కాస్ట్ మూడు లక్షలు ఉంటుందని తెలిపారు. అనంతరం కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ ఆధ్వ ర్యంలో పీఎం ఈజీపీ ద్వారా వందమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించడం కోసం 100 మాడల్ కామన్ సర్వీస్ సెంటర్లను స్థాపించేందుకు కలెక్టర్ అనుమతి మంజూరు చేస్తూ ప్రాజెక్టు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, విజయ్ కుమార్ యల్.డీ.ఎం. డీఆర్డీఏ మొగులప్ప, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్, డీఎండబ్ల్యుఓ ఎంఏ. రషీద్, ఆర్బీఐ ఎల్డీఓ దేబోజిత్ బరువ, నాబార్డ్ అధికారి షణ్ముఖ చారి, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్ తో పాటు ఏపీజీవీబీ, యుబిఐ, కెనెరా, యూకో, ఐసిఐసిఐ, డిసిసిబి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

చిన్నపిల్లల ఆస్పత్రి తనిఖీ..

సకాలంలో విధులకు హాజరై చిన్నపిల్లల కు వైద్యం అందిం చాలనికలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రం లోని పీడియాట్రిక్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో విధులు నిర్వహించే డాక్టర్ లేకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో హాజరై సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణ అపరిశుభ్రంగా ఉండడం చూసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారని అడిగారు.. ఆస్పత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చిన్నపిల్లలకు వైద్యం అందించే ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో పాలన టీమ్స్ తయారు చేయాలి..

గ్రామాలలో ప్రజాపాలన టీమ్స్ తయారు చేసి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ చాంబర్లో ప్రజా పాలన పై డీపీఓ, డీ.ఆర్.డీ.ఎ.సివిల్ సప్లై ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాలలో ఎన్ని టీమ్స్ ఇంతకుముందు పనిచేశాయని అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలనపై టీమ్స్ మండలాలలో పూర్తిచేసి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఈజీఎస్ పనులపై ఆరా తీశారు. ఉద్యానవన శాఖ ద్వారా డ్రాగన్ ఫ్రూట్ పండిస్తున్నారని ఎంపీడీవో జిల్లా కలెక్టర్ కు తెలిపారు. పంచాయితీ ఎన్నికలపై డీపీఓను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేజ్ వన్ అధికారుల డెసిగ్నే షన్స్ పంపాలని తెలిపారు. ప్రజాపాలన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని డీపీఓని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, డీఆర్డీఏ మొగులప్ప, డీపీఓ కృష్ణ, అడిషనల్ డీపీఓ సుదర్శన్, ఎంపీడీవోలు, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.





కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ - నారాయణపేట

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, సిద్ధార్థ యోగ విద్యాలయం, పతంజలి యోగా సమితి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన నిర్వహిస్తున్న ప్రకృతి ఆరోగ్య అవగాహన సదస్సు కరపత్రాలను గురువారం జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి ఆరోగ్య అవగాహన సదస్సులో నారాయణపేట జిల్లా ప్రజలందరూ పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు డాక్టర్ రామ్ కిషన్ , జిల్లా అధ్యక్షులు డా.నరసింహారావు ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు చిట్టెం పర్నిక రెడ్డి, గౌరవ అతిథులుగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య వక్తలుగా డాక్టర్ కే.వై రామచంద్ర ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.జి. పద్మ ప్రముఖ ప్రకృతి వైద్యులు,డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి చైర్మన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ, డాక్టర్ విజయ ఎల్లండి ప్రముఖ ఇన్ఫెక్షన్ డిసీజెస్ స్పెషలిస్ట్ అల్లూరి శ్రీనివాస్ చౌదరి విశ్వం మానవత సంస్థ వ్యవస్థాపకులు పాల్గొంటారు. సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల్య ఆహారం శారీరక మానసిక శ్రమ ,స్వచ్ఛమైన మనసు అవసరం ఇది ప్రకృతి వైద్యం తోనే సాధ్యం. ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేయడానికి ప్రముఖులు మన పట్టణానికి రావడం మన అదృష్టం అని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్అండ్‌బీ రాములు, తహసీల్దార్, నారాయణపేట మున్సిపల్ కమిషనర్ , గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ , పతాంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్ , వెంకటేష్ , విశ్వ మానవతా సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ - క్రిష్టా

ఉచిత ఆయుర్వేద శిబిరన్ని సద్వినియోగం చేసుకోండని ట్రస్ట్ అధ్యక్షులు శ్రేణిక్ కుమార్ దోక గురువారం అన్నారు. క్రిష్ణ మండలం కున్సీ గ్రామంలో ఖస్తూర్ రాజ్ మోక్ష ఆరాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయరాజ్ తిలక్ సూరీశ్వర్ జీ జన్మదినోత్సవ సందర్భంగా శనివారం ఉదయం 10 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు కున్సీ జైన్ మందిర్లో నిశ్చతులైన్ ఆయుర్వేద వైద్యుల చే ఉచిత ఆయుర్వేద చికిత్స,మందుల పంఎణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా గౌరవ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, నేరడ్గం పీఠాధిపతులు శ్రీ పంచమ సిద్ధలింగ మహా స్వామి, మరియు చేగుంట క్షిరాలింగ మహా స్వాములు హాజరా వుతారని అన్నారు. అదేవిదంగా భోజన సౌక ర్యం కల్పించడం జరిగిందని, పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్ పెన్సిల్ ఇవ్వడం జరి గిందని ట్రస్ట్ అధ్యక్షులు శ్రేణిక్ కుమార్ దోక తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కిరణ్ సేట్, ధనరాజ్ నహర్, గ్రామస్తులు శివరాజప్ప సౌకార్, నల్లే నర్సప్ప, జుట్ల అంబ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నా వాయిదా

నవ తెలంగాణ - ఊట్కూర్

రుణమాఫీపై సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో తలపెట్టిన ధర్నా వాయిదా వేయడం జరిగిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ(ఎం) పార్టీ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దృష్ట్యా ధర్నాను వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ ధర్నా వాయిదా విషయాన్ని రైతులు గ్రహించాలని కోరారు.

ధర్మన్న కుంట చెరువులో..
మట్టిని తొలగించాలని కలెక్టర్‌కు వినతి



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని ధర్మన్న కుంట చెరువులో మట్టి, మొరం వేశారని అట్టి మట్టి మొరంను తొలగించే చర్యలు చేపట్టాలని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు టి వెంకటేష్ గురువారం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో వర్షాల నుండి వచ్చే నీళ్ల ధర్మన్న కుంటలో నిలవడం లేదన్నారు. రాబోయే రోజుల్లో మరికల్లో మంచినీటి బోర్లలో సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇదివరకు ఇరిగేషన్ అధికారులకు, తాసిల్దారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని, జిల్లా కలెక్టర్కు విన్నవించారు. అదేవిధంగా పశువులకు, తాగడానికి ఇబ్బందికరంగా ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి మరికల్ ధర్మన్నకుంట చెరువులో మొరం మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో సీపీఐ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో మరికల్ ధర్మన్న కుంట చెరువు కింద ఉన్న రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా ఇరిగేషన్ శాఖ డీఈ వివరణ, జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ధర్మన్న కుంట చెరువులో వేసిన మట్టిమరంను త్వరలోనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని , చెరువును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, కొండన్న, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని ఓ బ్లాపూర్‌లో వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక ఊరేగింపులో భక్తి పాటలు పాటలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాసర్పంచ్ వెంకటేష్ గౌడ్ , అంజప్ప, భీమ్ రెడ్డి , బాలప్ప రాజులతో పాటు గ్రామ యువకులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణం రాయచూర్ రోడ్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద వినాయక చవితిని పురస్కరించుకుని ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదిదేవుడైన విగ్నేశ్వర స్వామిని అత్యంత భక్తితో చిన్నపెద్ద తేడా లేకుండా అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలను ఐదు రోజులపాటు ఉదయం, సాయంత్రం ప్రతినిత్యం ప్రత్యేక పూజలందుకుని మక్తల్ ట్యాంక్ బండ్ దగ్గర గణపతిని నిమజ్జనం చేశారు. ప్రజలందరూ సుభిక్షంగాఉండాలని, ఆ గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని మట్టి గణపతి విగ్రహ దాత కడుమూరు లావణ్య జగదీష్ దంపతులు కోరారు. ఆలయ అర్చకులు పవన్ కుమార్ జోషి చే ప్రతినిత్యం పూజా సేవాకర్తలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పోటాపోటీగా లడ్డు వేలంలో పాల్గొన్నారు. పెద్ద లడ్డు రూ.12500లకు బిలకంటి రాజేశ్వరయ్య కుమారుడు బిలకంటి రాము సొంతం చేసుకున్నాడు. అలాగే చిన్న లడ్డును రూ. 2151 లకు కల్వాల బాలనర్సయ్య, ఆపిల్ పండు రూ.1555లకు కల్వాల బాలకృష్ణ, టెంకాయ రూ.2500 రూపాయలకు కొత్త జగదీష్ గుప్త సొంతం చేసుకున్నారు. ప్రతి రోజు ఐదు రోజులపాటు కొత్త శ్రీనివాస్ గుప్తా,వట్టం రతన్ కుమార్ గుప్తా, వడ్వాట్ తిరుపతయ్య, చిగుళ్లపల్లి రాఘవేందర్ (మహాలక్ష్మి ఇండస్ట్రీస్), కొండా విజయ్ కుమార్, వట్టం నాగేందర్‌లచే అల్పాహారం నిర్వహించారు.అనంతరం ఆర్యవైశ్య మహిళలు, పురుషులు, చిన్నారులు భక్తితో భజన పాటలు పాడుకుంటూ , జై బోలో గణేష్ మహారాజ్ కీ జై అంటూ మక్తల్ మినీ ట్యాంక్ బండ్ దగ్గర విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి లంబోదరుడిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం , ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, పట్టణ ప్రజలు, పురుషులు, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

రూ. 21వేలకు గణపతి లడ్డూ కైవసం ..

నవతెలంగాణ - ధరూర్

కేటీ దొడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం చింతలకుంట గ్రామం లో యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్వామి వారి లడ్డూ వేలాన్ని గురువారం నిర్వహించారు. ఈ వేలంలో రూ.21 వేలకు అదే చింతలకుంట గ్రామానికి చెందిన సింగిల్విండ్ డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి కైవసం చేసుకున్నారు. యువసేన నిర్వహించబడ్డ లడ్డూ వేలం పాటలో కైవసం చేసుకున్న ఆయనకు శాలువాలతో సన్మానం చేసి లడ్డుని అందజేశారు. వీరి కుటుంబానికి అన్ని విధాలుగా ఆ భగవంతుడు తోడుగా ఉండి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ధనధాన్యాలతో, ఉండాలని వినాయకుని ప్రార్థిస్తూ ఆయనకు లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | సెప్టెంబర్ 13, 2024 | www.navatelangana.com



మెరుగైన వైద్యసేవలు అందించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. గురువారం గద్వాల ఏరి యా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డీపీ) మిషన్‌ను కలెక్టర్ వైద్య సిబ్బం దితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ డెంగ్యూ వంటి వ్యాధులలో రోగుల ప్రాణాలను కాపాడటంలో ప్లేట్‌లెట్స్ అత్యంత కీలకమని వివరించారు. మిషన్ ద్వారా రోగులకు అత్యవసర సమయంలో ప్రాణాధారమైన ప్లేట్‌లెట్స్‌ను సమయానికి అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. డెంగ్యూ వంటి రక్త సంబంధిత వ్యాధుల కారణంగా ప్లేట్‌లెట్స్ అవసరమయ్యే సమయంలో, దూరంగా ప్రయా ణించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సదుపాయం అందు బాటులో ఉందని,ప్రజల ందరూ అవసరమైనప్పుడు ఈ సదుపా యాన్ని వినియోగించుకోవాలన్నారు. భవిష్యత్‌లో మరిన్ని నూతన సాంకేతికతలు, పరికరాలు అందుబాటులోకి తీసుకోస్తామని అన్నారు. వైద్యాధికారులు , టెక్నీషియన్లను (సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్) మిషన్ ఎలా పనిచేస్తుందో, మిషన్ పూర్తి ప్రక్రియను కలెక్టర్‌కు వివరించారు. వైద్య సి బ్బంది ఈ సాంకేతికతను సమర్థంగా ఉపయోగించి ప్లేట్ లెట్స్ అవసరమైన రోగులకు తక్షణ సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత, వ్యాధి నివారణ చర్యలను పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకో వాల న్నారు. ప్రజల సంక్షేమం కోసం వైద్యాధికారులు, సిబ్బంది తమ బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, వారి ఆరోగ్యాలను కాపాడే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ వినోద్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ పార్వతమ్మ ,డా.మాదవి, అసోసి యేట్ పాతా లజిస్ట్ , మెడికల్ ఆఫీసర్ వృషాలి, ఇతర వైద్యులు, టెక్నీషి యన్ రామ కృష్ణ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొసలి కలకలం



నవతెలంగాణ - ధరూరు

మండలంలోని గుడ్డందొడ్డి గ్రామంలో భారీ మొసలి కలకలం రేపింది . గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణ సమీపంలో మొసలి ప్రత్యక్షం కావడంతో కలకలం రేపింది. గ్రామస్తుల్లో ఆందోళన మొదలై ఆవేదనకు గురయ్యారు. ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకొని పట్టుకొని జూరాల ప్రాజెక్టులో మొసలిని వదిలారు. అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. నెట్టంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టులు గుడ్డందొడ్డిలో నిర్మించిన రిజర్వాయర్ నుంచి భారీ మొసలి గ్రామంలోనికి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కనిపించడంతో గ్రామస్తులు ఆందోళనకు గురి కావడంతో గ్రామస్తులు అటకశాఖ అధికారులకు పోలీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అటవీ శాఖ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది గ్రామానికి చేరుకొని గ్రామస్తుల సహాయంతో మొసలిని పట్టుకుని జూరాల ప్రాజెక్టులో వదిలినట్లు అధికారులు తెలిపారు. ఎక్కడైనా మొసలి కనపడితే భయాందోళనకు గురికాకుండా సమాచారం ఇవ్వాలని పోలీస్ శాఖ అధికారి ఎస్సై జై అబ్దుల్ సుకుర్ తెలిపారు. మొసలి బరువు 1.5 కింటాలు బరువు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్, పోలీసు అధికారులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

- ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలోని డ్యామ్ రహదారిపై గురువారం సాయంత్రం ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాహనాలు దారులకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనాలు నడిపిన అరుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తప్పవు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై కన్న తల్లిదండ్రులకు కడుపుకోత తీసుకురావద్దని యువతకు ఆయన హితవు పలికారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా,ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించక పోయినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వాలంటీర్‌కు..
రూ. పదివేలు అందజేత



నవతెలంగాణ - గట్టు

మండలంలోని బల్గేర ఎంపీపీఎస్ పాఠశాలలోని ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల కారణంగా బల్గేర గ్రామానికి ఒక్కరే గవర్నమెంట్ టీచర్ రావడంతో ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. బల్గేర పాఠశాలలోని విద్యార్థులు మొత్తం 250 గాను కేవలం ఒకే ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రావడంతో విద్యను అందించడానికి ఇబ్బందిగా ఉండేది. ఒక వాలంటీర్ కావాలని ప్రధానోపాధ్యాయురాలు దినవతి కోరారు. ఈ విషయాన్ని గ్రహించి విషయం తెలుసుకున్న రామకృష్ణ నాయుడు ముందుకు వచ్చి ఇక్కడ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని, బల్గెర గ్రామంలోని విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఒక విద్యా వాలంటీర్ ఏర్పాటు చేసుకొని ఆయనకు పదివేల రూపాయలు అంద జేశారు. ప్రధానోపా ధ్యాయులు విద్యార్థులు ఆయన్ని అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు దినవతికి పదివేల రూపాయలను అందజేశారు. ఆయనతో పాటు బుగ్గల నరసింహులు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఇంటర్‌లో 100శాతం..
ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రశంసా



నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు కేజీబీవీ ఇంటర్‌లో 100శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ప్రిన్సిపాల్ గుంటి గోపిలత తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంచే ప్రశంసలు అందుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 283 కేజీబీవీ జూనియర్ కళాశాలలుండగా అందులో 17కేజీబీవీ కళాశాలల్లో ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత ఫలితాలు ఉండగా అందులో గద్వాల జిల్లా నుంచి గట్టు కేజీబీవీ జూనియర్ కళాశాల ఒకటని అన్నారు. ప్రశంసకు ప్రోత్సహి ంచిన జిల్లా విద్యాధికారి కి, జెండర్ సమన్వయ కర్తలు, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

అసమానతలు లేని సమాజాన్ని..
ఆకాంక్షించిన యోధుడు ఏచూరి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆర్థిక సమానతలు, అంతరాలు లేని సమాజాన్ని ఆకాంక్షించి ఆ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు ఉద్యమించిన పోరాట యోధుడు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి అన్నారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా శ్వాసకోస సమస్యలతో బాధపడుతున్న సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గురువారం మరణించారని తెలిపారు . చదువుకున్నప్పటి నుంచే విద్యార్థి ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేసి విద్యారంగ సమస్యల పరిష్కారం పోరాడుతూ అనేక సార్లు జైలు జీవితం అనుభవించారన్నారు. ప్రతి ష్టాత్మక యూనివర్సిటీలలో బంగారు పతకాలు సాధిం చిన ఉన్నత ఉద్యోగ అవకాశాలు వచ్చిన వాటన్నింటినీ కాదని, తన జీవితాంతం పీడత ప్రజల పక్షాన పోరాడారని ఆయన సేవలను కొనియాడారు. తన జీవితాంతం అంతరాలు లేని, ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పరితపించారని అన్నారు. 2004లో కనీస ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు లేని సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ నుంచి ప్రజల ఉపాధి ని పెంచి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆర్థిక సాధికారత చేకూర్చే ప్రతిపాదనలు పంపారని తెలిపారు. అందులో ప్రధానంగా అటవీ హక్కుల చట్టం గ్రామీణ ఉపాధి హామీ చట్టం సమాచార హక్కు చట్టం జాతీయ ఆహార భద్రత చట్టం వంటి చట్టాల రూపకల్పనలో కీలకపాత్ర పోషిం చారన్నారు. సంపదను వికేంద్రీకరించి ప్రజలకు ఉపాధి అవకా శాలు కల్పించడం ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించవచ్చని, ఆ దిశగా ప్రభుత్వాలపై ఒత్తిడీ చేశారని పేర్కొన్నారు. జీవితాంతం పార్టీ నియమాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా నిజాయితీ నిబద్ధతతో వ్యవహరించారని నిరాడంబర జీవితాన్ని గడుపుతూ పార్టీ కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, ఉప్పేర్ నరసింహ, నర్మద , కార్మికులు రామకృష్ణ, సీతారాం , ఆంజనే యులు , చంద్రు , గణేష్, కృష్ణ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వమే సంక్షేమ పథకాలు అందించాలి

- బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రతిపాదన విరమించుకోవాలనీ, బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించి ప్రభుత్వమే బోర్డు నుంచి సంక్షేమ పథకాలు అందించాలనీ తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ,సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ వీ నరసింహ అన్నారు. తెలంగాణ భవన , తదితర నిర్మాణ రంగా కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం , శాశ్వత , పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పజెప్పాలని ప్రభుత్వం తన బాధ్యతను తప్పుకోవాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ ఆఫీసులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. భవన , తదితర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి అమలు చేస్తున్న ప్రమాద బీమా రూ. 6 లక్షల 30 వేల నుంచి 5 లక్షలకు తగ్గించి, సహజ మరణం బీమా రూ.లక్ష 30 వేల నుంచి శాశ్వత అంగవైకల్యం రూ. 5 లక్షలు పా క్షిక అంగవైకల్యం 4 లక్షలు ఈ సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ఆగస్టు 21న ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్లకు ఆహ్వానించారు. వెల్ఫేర్ బోర్డు అడ్వెంచర్ కమిటీ లేకుండానే బోర్డు ఆమోదంతోనే టెండర్లకు పిలుస్తున్నట్లు ప్రకటించారని పేర్కొన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధనల ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వెంచర్ కంపెనీ కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించి వారి ఆమోదంతోనే బోర్డు నిధులను ఖర్చు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా అడ్వైజర్ కమిటీని నియమించకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం తన ఇష్టానుసారంగా బోర్డు నిధులు ఖర్చు చేసిం దని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ఇంది రమ్మ రాజ్యం తీసుకొస్తాం , బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వవద్దు ఇవ్వకుండా ఇవ్వరాదని వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను ప్రభుత్వమే నిర్వహించి అందించాలన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులో రక్షించాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వెంచర్ని వెల్ఫేర్ బోర్డు అడ్వెంచర్ కంపెనీ కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని, బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమ కోసమే ఖర్చుచేయాలని, ప్రమాద మరణానికి రూ.10 లక్షలు , సహజమరణానికి ఐదు లక్షలు , దహన సంస్కార సంస్కరణల ఖర్చు ప్రస్తి వివాహ కానుకలను లక్ష రూపాయలకు పెంచాలన్నారు. ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ ఏ సి ఎల్ డి సి ఎల్ జూనియర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పరిహారం చెల్లించాలన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11వ తేదీ నుంచి 15 వరకు జిల్లాలోని నిర్మాణ కార్మికులు అందరూ సంతకాల సేకరణ చేసి 16వ తేదీ రోజు కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులు తదరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే 23న హైదరాబాదులోని కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు వేలాదిగా కార్మిక వర్గం కదలి వచ్చి సంక్షేమ బోర్డును కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సీతారాములు , టీ చందు, నాగరాజు , వై రమేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఘన సన్మానం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన ఎస్.గోకారన్న ఎస్. సువార్తమ్మ దంపతుల కుమార్తె ఎస్.రుబిక జాతీయ అగ్రికల్చర్ ఐకార్ విభా గంలో 383 ర్యాన్క్ సాధించి,కేటగిరి విభాగంలో 48 ర్యాన్క్ సాధించింది. ఈ విషయం తెలుసుకున్న బిజ్వారం తిరుమలేష్ గురువారం విద్యార్థిని రుబిక నివాసానికి చేరుకొని శాలుశాతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. తిరుమలేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని, వారి పేదరికాన్ని గుర్తించి విద్యార్థిని రుబిక జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితంసాధించడం అభినందనీయమని అన్నారు. చదువు ద్వారానే పేదరికాన్ని రూపుమార్చుకోవడం జరుగుతుందని అన్నారు. సమాజంలో ఆస్తులు, ఐశ్వర్యాలు ఎన్ని ఉన్నా చదువుకోవడానికి జ్ఞానం లేకపోతే సున్నా అని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఎస్.రుబికను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లా ఉప సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎస్. రంజిత్ కుమార్,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరశురాం మాదిగ,విద్యార్థి సంఘం నాయ కుడు గంజిపేట వంశీ గురువారం విద్యార్థినీ నివాసానికి చేరుకొని రుబికను శాలుశాతో సన్మానించి స్వీట్ తినిపించి, పూలమొక్కన అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని, వారి పేదరి కాన్ని గుర్తించి విద్యార్థిని రుబిక జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితం సాధించడం అభినందనీయమని అన్నారు.



రాష్ట్ర చైతన్య సభ కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ - అయిజ

అయిజ మండలం సంకాపురం గ్రామ మాజీ సర్పంచ్ సుజాత రాముడు చేతుల మీదుగా రాష్ట్ర చైతన్య సభ కరపత్రాను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. అనంతరం దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో 27 సెప్టెంబర్ 2024న జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య మహాసభ హైదరాబాద్ నగరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ ఆర్ శ్రీకాంత్, కూర్మన్న తదితరులు పాల్గొన్నారు.



జూరాలలో 11 గేట్లు ఎత్తివేత

- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి
- జూరాలకు స్వల్పంగా తగ్గిన వరద



నవ తెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో గురువారం అధికారుల సమాచారం మేరకు కర్నాటక ప్రాంతంలో ఆలుమట్టి నారాయణపూర్ డ్యామ్ నుంచి స్వల్పంగా వరదనీరు తగ్గడంతో జూరాలలో తగ్గింది. అదే తరుణంలో ఎగువ ప్రాంతం నుంచి జూరాలకు వచ్చి చేరుతున్న వరద నీరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు 1 లక్ష క్యూసెక్కుల నీరు రాగా ప్రాజెక్టులో 11క్రస్ట్ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి 78వేల 507నీరు గేట్ల ద్వారా వదులుతున్నారు. 5 టీఎంసీల నీటిమట్టం ఉన్నట్లు జల విద్యుత్ కేంద్రం ద్వారా ఐదు యూనిట్లలో 34 వేల 240 క్యూసెక్కుల నీటిని కరెంటు ఉత్పత్తికి వాడుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి 317.860 నీటిమట్టం ఉన్నట్టు అధికారులు తెలిపారు. నెట్టెంపాడుకు 750 , లెఫ్ట్ కెనాల్‌కు 730 , రైట్ కెనాల్ 570నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలోనికి కాలువలకు 1 లక్షల 14 వేల 911 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

నామకరణోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో టీఆర్ఎస్వీ నాయకులు వినోద్‌కుమార్‌శెట్టి కూతురు నిత్యశ్రీ నామకరణోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా పార్టీ నాయకుడు బాసు హనుమంత నాయుడు , జిల్లా నాయకులు మాల మల్లికార్జున్, అశ్వ మారెప్ప, తిరుమలేష్, బాసు గోపాల్, హలీం పాషా, గంగాధర్, రాజగోపాల్, మాచర్ల లోకేష్, కామేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థపై నిర్మూలనపై అవగాహన



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని మద్దెలబండ గ్రామంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ ఆట,పాట, మాటలతో ప్రజలకు బాల కార్మిక నిర్మూలన, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించేవిధంగా కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఆదేశాల మేరకు.. డీపీఆర్ఓ రఫీయోద్దీన్ ఆధ్వర్యంలో కళాకారులను గ్రామా లకు పంపి ఆటపాటలతో సమాజంలో జరిగే రుగ్మతలను రూపు మాపేందుకు ఆట, పాటల రూపంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో రేలారే ప్ర సాద్, రమాదేవి, కేశవులు, హజరత్, స్వామి, భూపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

భౌతికకాయానికి నివాళి

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గద్వాల పట్టణంలోని చింతలపేటకు చెందిన టింబర్ డిపో నాసిర్, కే.టీ దొడ్డి మండలం ఈర్లబండ గ్రామానికి చెందిన బోయ జమ్మన్న అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్,రవీందర్ నాయుడు, ఎండీ.నాసిర్, గఫూర్,ఎండీ. మహమ్మద్, మహబూబ్, గంగాధర్, నాగన్న, హలీంభాష,గోవిందు,కామేష్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

